## ఉట్నూర్ సీఐగా మొగిలి

బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ మొగిలి

ఉట్నూర్, మార్చి 7: ఉట్నూర్ సీఐగా మొగిలి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇయన కరీంనగర్ నుంచి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన రామకృష్ణాగౌడ్ బదిలీ అయినప్పటికీ వెయింటింగ్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు సైతం పోలీసులకు సహరించి శాంతిభద్రతలకు తోడ్పడాలని కోరారు. సిబ్బంది తదితరులున్నారు.

## రాష్ట్ర సలహాదారుడిగా బ్రహ్మానందారెడ్డి

ఎదులాపురం, మార్చి 7: తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్‌వన్ (ఐఎన్‌టీయూసీ) అనుబంధ సంఘం రాష్ట్ర సలహాదారుడిగా బ్రహ్మానందారెడ్డిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి తెలిపారు. ఇచ్చోడ పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా బ్రహ్మానందారెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. ఇది వరకు జిల్లా అధ్యక్షుడిగా,రాష్ట్ర సంఘం జాయింట్ సెక్రటరీగా పనిచేశారు. ఈ నియామకంపై జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారి కృష్ణ, అల్లాడి రఘురామ్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు సంపత్‌కుమారి, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు

భీంపూర్, మార్చి7: తాంసి, భీంపూర్ మండలాల్లో ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తాంసి మండలంలో జడ్పీఎస్ఎస్, మహాత్మా జ్యోతిబాపూలే గురుకులం, ఆశ్రమ, కేజీబీవీల్లో 285 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 113 మంది బాలురు, 172 మంది బాలికలు ఉన్నారు. భీంపూర్ మండలంలోని నాలుగు జడ్పీఎస్ఎస్‌లు, ఒక ఆశ్రమ పాఠశాల కలిపి మొత్తంగా 160 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 103 మంది బాలురు. 57 మంది బాలికలు ఉన్నారు. తాంసి, కప్పర్ల, అందర్‌బంద్‌లో కేంద్రాల్లో ఏర్పాటు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నార్నూర్: ఎంపీడీవో కార్యాలయంలో మహిళ లను సన్మానిస్తున్న నాయకులు, ఉట్నూర్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహిళ లను సన్మానిస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఇంద్రవెల్లి: అటవీ శాఖ కార్యాలయంలో

బజార్‌హత్నూర్: మహిళా దినోత్సవంలోపాల్గొన్న మహిళ లు, ప్రజాప్రతినిధులు

ఇంద్రవెల్లి, మార్చి 7: మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎఫ్ఆర్వో సంతోష్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఇక్కడ అటవీ శాఖాధికారులు విద్యానంద్, నర్సయ్య, జ్యోతి, పద్మ పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాలలో..

బోథ్, మార్చి 7: బోథ్‌లోని నాగభూషణం ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లులు, ఉపాధ్యాయులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్ఐ సునీత, లక్ష్మిని శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. హెచ్ఎం కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బోథ్‌లో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సంఘం అధ్యక్షురాలు సరళ, ప్రధాన కార్యదర్శి మాధవి, కోశాధికారి వేణి, ఉపాధ్యక్షురాలు మమత, జిల్లా అధ్యక్షురాలు ధన, సభ్యులు పాల్గొన్నారు.

బోథ్: ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు

ఇచ్చోడ: మహిళా ఉద్యోగిని సన్మానిస్తున్న ఎంపీడీవో

### స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలి

నార్నూర్, మార్చి7: స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ కనక మోతుబాయి ఆకాంక్షించారు. ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు విద్యతోపాటు సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం మహిళలను శాలువాలతో సన్మానించారు. ఇక్కడ నార్నూర్ ఎంపీటీసీ అబేదాఖానమ్, నాగల్‌కొండ ఎంపీటీసీ కళావతి, గుండాల ఎంపీటీసీ యత్మాబాయి, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, ఎంపీటీసీ పరమేశ్వర్, ఏపీవో రాథోడ్ సురేందర్, అసిస్టెంట్లు శ్రీధర్, రాజేందర్, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, టీఆర్ఎస్వీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్, తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ ఉన్నారు.

### సమాజంలో మహిళల పాత్ర కీలకం

ఉట్నూర్, మార్చి7: నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు అన్నారు. గురువారం ఎంపీడీవో సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామమన్నారు. మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలి

ఉట్నూర్ రూరల్, మార్చి7: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. ఘన్‌పూర్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులతతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంద్ర లత, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

### ఆడవాళ్లు అబలలు కాదు సబలలు

బజార్‌హత్నూర్, మార్చి 7: ఆడది అబల కాదు సబల అని ఎంపీపీ అజిడే జయశ్రీ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ, జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య మాట్లాడారు. మహిళ లేనిదే సృష్టి లేదని తెలిపారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను శాలువాలతో సత్కారించి సన్మానించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ఎంపీవో అతుల్, ఏపీవో శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కాంచనమాల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### మహిళా ఉద్యోగినులకు సన్మానం

ఇచ్చోడ, మార్చి 7: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకు గురువారం మహిళా ఉద్యోగినులను ఎంపీడీవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివ కుమార్, ఎంపీవో, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

### సిరికొండలో..

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, ఆర్ఐ విలాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం

ఆదిలాబాద్ రూరల్, మార్చి7: ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఉపాధ్యాయురాలు , మహిళా హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. మహిళలు పోరాట, సామాజిక స్ఫూర్తి కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అత్యన్నత స్థానానికి ఎదిగిన మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళా హక్కుల ఉద్యమకారిణి ఆత్రం సుగుణను సత్కరించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ అనిత, అధ్యాపకులు జ్యోత్స్న, భువన, సలేహా, ఆఫ్రీన్‌జాకీర్ హుస్సేన్, ప్రతాప్‌సింగ్, రఘునాథ్, సంతోష్‌కుమార్, రమేశ్, నర్సింగరావు, దయాకర్ ఉన్నారు.

### తాంసిలో ..

భీంపూర్ (తాంసి), మార్చి7: తాంసి మండల ప్రజాపరిషత్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధికారులు, సిబ్బందిని ఎంపీపీ సురుకుంటి మంజుల, అధికారులు సన్మానించారు. అలాగే ఉద్యోగులు ఎంపీపీ , వైస్ ఎంపీపీ రేఖను సన్మానించారు. ఐకేపీ, ఈజీఎస్, తహసీల్, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులతను సన్మానిస్తున్న ఎంపీపీ

భీంపూర్: ఎంపీపీ సురకంటి మంజులను సన్మానిస్తున్న ఉద్యోగులు

## గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు

బోథ్, మార్చి 7: గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామని బోథ్ జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. గురువారం పట్నాపూర్‌లో రూ. 5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... గ్రామంలో రూ. 20 లక్షలతో హైమాస్ట్ లైట్లు, మురుగు కాలువలు, అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణం తదితర పనులు చేపట్టామన్నారు. అనంతరం జడ్పీటీసీని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. మాజీ సర్పంచ్ సుగుణ, కైలాస్, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్‌యాదవ్, రమణాగౌడ్, రఫీ, పంద్రం శంకర్, అంగన్‌వాడీ టీచర్ సుశీల పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త పరీక్షలు

బోథ్, మార్చి 7: మర్లపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అనీమియా ముక్తభారత్ పథకంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో డాక్టర్లు సాగర్, స్వప్న విద్యార్థులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అరికట్టవచ్చన్నారు. ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. ఫార్మసిస్ట్ ఓంప్రకాశ్, ఏఎన్ఎం సుజాత, హెచ్ఎం హన్మాండ్లు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రం తనిఖీ

భీంపూర్, ( తాంసి) మార్చి7: తాంసిలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ లక్ష్మి తనిఖీ చేశారు. మాస్ కాపీయింగ్ జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 322 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ సుదర్శన్ తహసీల్దార్‌కు వివరించారు.

## పైపులకు మరమ్మతులు

నార్నూర్, మార్చి7: తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం గాదిగూడ మండలం కారి(కే) గ్రామంలో పైపులైన్లకు మరమ్మతు చేయించామన్నారు.

## స.హ. చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి

భీంపూర్, (తలమడుగు) మార్చి7: ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని తలమడుగు ఎంపీడీవో శేఖర్‌కు స్థానిక యువకుడు ప్రేమేందర్ గురువారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీవో తప్పకుండా అమలు చేస్తామన్నారు.

# 'కుష్ఠు వ్యాధి' సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నార్నూర్, మార్చి7: కుష్ఠువ్యాధి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని వైద్యాధికారి రాంబాబు సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 24 వరకు కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే చేపట్టాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తల సమన్వయంతో ఇంటింటా సర్వే చేపట్టి, కుష్ఠు వ్యాధి లక్షణాలు కలిగిన బాధితులను గుర్తించాలని సూచించారు. లక్షణాలు కనిపించిన వారికి దవాఖానకు తరలించి వైద్యం అందించాలని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటు ఉంచుకోవాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇక్కడ హెచ్ఈవో చౌహాన్ నాందేవ్, ఆరోగ్య పర్యవేక్షుడు చౌహాన్ చరణ్‌దాస్ పాల్గొన్నారు.

నార్నూర్: మాట్లాడుతున్న వైద్యాధికారి రాంబాబు

### వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

ఇంద్రవెల్లి, మార్చి7: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుందని ఇంద్రవెల్లి పీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. గురువారం ఇంద్రవెల్లి పీహెచ్‌సీ సమావేశ మందిరంలో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ నెల 11 నుంచి 24 వరకు కుష్ఠు వ్యాధిపై ఇంటింటి సర్వే చేయాలన్నారు. ఎవరికైనా కుష్ఠు వ్యాధి సోకినట్లు అయితే బహిర్గతం కావడానికి 3 నుంచి 5 సంవత్సరాలు పడుతుందన్నారు. ఈ వ్యాధి చర్మం, నరాలకు సోకుతుందన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి కుష్ఠు వ్యాధి నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో కుష్ఠు వ్యాధికి చికిత్స అందిస్తారని తెలిపారు. ఇక్కడ సీహెచ్‌వో సందీప్, పీహెచ్ఎన్ జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ జాదవ్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది లక్ష్మీకాంతమణి పాల్గొన్నారు.

బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

ఇచ్చోడ, మార్చి 7: మండల కేంద్రంలోని సిరికొండ బస్టాండ్ వద్ద ఇచ్చోడ బీఆర్ఎన్ యువ నాయకులు, భారత్ జాగృత్ మండల కన్వీనర్ మైన మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత్ జాగృత్ మండల కన్వీనర్ మహేశ్‌కుమార్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రయాణికులకు దాహార్తి తీర్చడానికి చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగుల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ నిమ్మల శివకుమార్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, మల్లేశ్, రాజేశ్వర్, అనిల్, రాకేశ్ పాల్గొన్నారు.

## ముత్యాలపోచమ్మకు బోనాలు

ఉట్నూర్ రూరల్, మార్చి 7: మండలంలోని గంగన్నపేట్‌లో గురువారం ముత్యాల పోచమ్మకు గ్రామస్తులు చలిబోనాలు సమర్పించారు. ప్రతి ఏటా శివరాత్రికి ముందు చలి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నదని మహిళలు పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మకు మొక్కుకున్నారు. ఇక్కడ ఆలయ కమిటీ నిర్వాహకుడు కొత్తపెల్లి మహేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రత్నపురిగడ్డలకు భలే గిరాకీ

బోథ్, మార్చి 7: మహాశివరాత్రికి భక్తులు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఈ క్రమంలో అల్పాహారంగా పండ్లు, రత్నపురి గడ్డలు తీసుకుంటారు. శుక్రవారం మహాశివరాత్రి జరపుకోనుండగా గురువారం మండల కేంద్రంలోని చిరు వ్యాపారులు రత్నపురి గడ్డలను అమ్మకానికి తీసుకొచ్చారు. కిలో రూ. 40 నుంచి రూ. 50 వరకు విక్రయించారు. శివరాత్రి సమయంలోనే దొరికే రత్నపురి గడ్డలను చాలా మంది ఇష్టంగా కొనుగోలు చేసి తీసుకెళ్తారని వ్యాపారులు తెలిపారు.

## యువతకు ఉపాధి కల్పించాలి: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం,మార్చి7: పారిశ్రమిక వేత్తలు యువతకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం పట్టణంలో జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలుకల్పించేలా పారిశ్రమిక వేత్తలు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఐటీఐ ఆధ్వర్యంలో అప్రెన్‌టిషిప్ మేళా ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశ్రమికవేత్తలు తమ ఉత్పత్తులు వృద్ధి చేసుకుంటూ యువతకు ఉపాధి అవకాశాలు చూపి జిల్లా అభివృద్ధికి పాడుపడాలని కోరారు. ఐటీఐ రీజినల్ డైరెక్టర్ సీతారాములు, ప్రిన్సిపాల్ సుజాత, శిక్షణాధికారి శ్రీనివాస్, డీఐసీ జీఎం పద్మభూషన్‌రాజు, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి , పారిశ్రమికవేత్తలు, ఐటీఐ విద్యార్థులు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మహిళా కమిషన్ సభ్యురాలు

ఇటీవల బదిలీపై వచ్చిన కలెక్టర్ రాజర్షిషాను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి గురువారం కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఇక్కడ ఐటీడీఏ డైరెక్టర్ మర్సుకోల బాపురావు, నాయకులు మల్లయ్య, గంగన్న, అడెల్లు ఉన్నారు.

### ఆదిలాబాద్ డీఎస్పీకి సన్మానం

ఇటీవల బదిలీపై వచ్చిన ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డిని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. మహిళలకు సంబంధించిన కేసులు వెంటనే పరిష్కరించి మహిళలకు సత్వర న్యాయంజరిగేలా చూడాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలి

ఇంద్రవెల్లి, మార్చి 7 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నాగోబా ఆలయ చరిత్రతోపాటు జాతర గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెస్రం వంశీయులు శాలువాతో సన్మానించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మృతి వనం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ప్రజాపాలన దరఖాస్తులతోపాటు ఆన్‌లైన్ నమోదు వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఖుష్బూ గుప్తా, తహసీల్దార్ ప్రవీణ్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, గిర్దావర్ మెస్రం లక్ష్మణ్, ఎండీవో భాస్కర్, ఇంద్రవెల్లి జీపీ ఈవో సంజీవరావు, మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, నాగోబా ఆలయ పూజారి మెస్రం షేకు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకరణ్‌రెడ్డికి నాయకుల పరామర్శ

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

ఉట్నూర్, మార్చి 7 : మాజీ ఎంపీ నగేశ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ గురువారం మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని పరామర్శించారు. ఇటీవల మంత్రి తమ్ముడు అల్లోల హన్మంతరెడ్డి చనిపోయిన విషయం తెలుసుకున్న నాయకులు ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

ఎదులాపురం, మార్చి 7 : తెలంగాణ విద్యార్థి పరిషత్-2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీఈవో ప్రణీత గురువారం వేర్వేరుగా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, పట్టణ కార్యదర్శి రాథోడ్ మిథున్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మేడిగూడకు హెచ్ఎం చేయూత

జైనథ్, మార్చి7: మేడిగూడ గ్రామ కూడళ్లు, పాఠశాలకోసం హెచ్ఎం పొద్దుటూరి లక్ష్మారెడ్డి గురువారం రూ.20 వేల విలువైన 7 సిమెంటు బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తన పరిధిలో గ్రామానికి సహకరించడం సంతృప్తిగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తూడం పొచ్చన్న, ఉపాధ్యాయులు భవాని, ఆనంద్, పెంటపర్తి ఊశన్న తదితరులున్నారు.

## పెండింగ్ లేకుండా చూడాలి

నార్నూర్, మార్చి7: ధరణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని టీడబ్ల్యూ ఎస్‌డీసీ గంగాధర్ అధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేసి, ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన ఆన్‌లైన్ దరఖాస్తు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు త్వరగతిన పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ జాడి రాజలింగం, డిప్యూటీ తహసీల్దార్ అమృత్‌లాలా, అసిస్టెంట్లు శ్రీధర్, రాజేందర్ ఉన్నారు.

## ఎస్‌జీటీ క్యాలెండర్ ఆవిష్కరణ

బోథ్, మార్చి 7: కస్గుట్ట జిల్లా పరిషత్ ఉతన్న పాఠశాల ఆవరణలో గురువారం ఎస్‌జీటీ యూనియర్ రూపొందించిన 2024-25 క్యాలెండర్‌ను నోడల్ అధికారి ఇదాపు పోశెట్టి ఆవిష్కరించారు. పాఠశాలల పని దినాలు, సెలవులు, పాఠశాలలకు సంబంధించిన సమాచారంతో క్యాలెండర్లను ముద్రించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్, రవి, సునీల్, రవి, సీతారాం, సుదర్శన్‌గౌడ్, రాకేశ్‌కుమార్ ఉన్నారు.

## ఉరేసుకొని ఒకరి మృతి

ఉట్నూర్ రూరల్, మార్చి 7: నాగాపూర్‌కు చెందిన సింగారే యోగిరాజ్(35) గురువారం ఉరేసుకొని మృతి చెందాడు. ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం , యోగిరాజ్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. కుటుంబ కలహాలతో గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య సింగారే అనిత ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజాపాలన దరఖాస్తుల సవరణ

బోథ్, మార్చి 7: మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో స్వీకరించిన ప్రజా పాలన దరఖాస్తులో దొర్లిన తప్పులు సవరించేందుకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం దరఖాస్తులు స్వీకరించారు. అర్హత కలిగి ఉండి గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో కొంత మందికి జాబితాలో చో